# డా. మోతుకూరి అంజయ్యకు
# జాతీయ అత్యుత్తమ గ్రంథాలయ సేవ అవార్డు-2021

**(National Level Outstanding Library Service Award)**




ద్రావిడ విశ్వవిద్యాలయ, కేంద్ర గ్రంథాలయంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డా. మోతుకూరి అంజయ్యకు "జాతీయ అత్యుత్తమ గ్రంథాలయ సేవ అవార్డు- **2021**" **(National Level Outstanding Library Service Award)** అవార్డును పొందారు. ఈ అవార్డును తమిళనాడుకు చెందిన **Madras Library Association (MALA)** వారు ప్రకటించారు.

డా. మోతుకూరి అంజయ్య గారు గ్రంథాలయ శాస్త్రం మరియు రాజనీతి శాస్త్రంలోనూ కూడా (రెండు పి. హెచ్. డి.లను) సిద్ధాంత గ్రంథాలను పూర్తి చేయడమే కాకుండా, రెండు సార్లు జాతీయ స్థాయి మరియు ఒక సారి రాష్ట్రస్థాయి అర్హతా పరీక్షలలోనూ ఉత్తీర్ణతలను సాధించి, జాతీయ స్థాయిలోనూ పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మొదటి వ్యక్తి డా. అంజయ్య గారు. వీరికి బోధన రంగంలో ఇరవై ఐదు సంవత్సరాలు మరియు పరిశోధన రంగంలోనూ పన్నెండు సంవత్సరాల అనుభవం కలదు. అంజయ్య గారి పర్యవేక్షణలో పది పి. హెచ్. డి., **55** మంది ఎం.ఫిల్ పట్టాలను పొందారు. దాదాపు వందకు పైగా అంతార్జాతీయ, జాతీయ మరియు రాష్ట్రస్థాయి సదస్సులల్లో పాల్గొనేమేకాకుండా పరిశోధన పత్రాలు సమర్పించారు మరియు జాతీయ, అంతర్జాతీయ గ్రంథాలయ శాస్త్ర పత్రికల్లో **80** పైగా వ్యాసాలు ప్రచురించారు. వీరు రాసిన రెండు పుస్తకాలను జర్మనీకి చెందిన **VDM & LAP Publishers** మరియు మరో రెండు పుస్తకాలను ప్రముఖ జాతీయ ప్రచురణ సంస్థలు ప్రచురించడమే కాకుండా, దూరవిద్యకు సంబంధించిన విద్యార్థులకు సులభంగా అర్థమైన రీతిలో **12** పుస్తకాలను ద్రావిడ, శ్రీ వేంకటేశ్వర మరియు కాకతీయ విశ్వవిద్యాలయాలకు రాయడం జరిగింది. అంతేకాకుండా

రాష్ట్రస్థాయిలో అనేక జిల్లాలో పబ్లిక్ లైబ్రరీలలో పనిచేస్తున్న గ్రంథపాలకులకు నిర్వహించే శిక్షణా తరగతులలో అనేక అంశాలపై ముఖ్యంగా గ్రంథాలయాలల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత ఉపన్యాసాలు ఇచ్చారు.

డా. మోతుకూరి అంజయ్య గారు ప్రముఖ గ్రంథాలయ శాస్త్ర పత్రికలకు ఎడిటోరియల్ బోర్డు మెంబరుగా వ్యవహరిస్తున్నారు మరియు ఇటివల కాలంలో కాకతీయ విశ్వవిద్యాలయ గ్రంథాలయ శాస్త్ర విభాగంలో **BOS** మెంబరుగా నియమించబడినారు.

డా. మోతుకూరి అంజయ్య గారు పేద విద్యార్థులకు అనేక పోటి పరీక్షలకు ఉచిత తరగతులు నిర్వహించారు. ఉదా: **Edect, DSC, NET / SLET, SI, Police Constable Exams**

డా. అంజయ్య గారి గత చరిత్రను పరిశీలిస్తే...... వీరు నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. కుటుంబ ఆర్థిక పరిస్థితుల మూలంగా ఉన్నత చదువులు చదవలేక, స్కూటర్ మెకానిక్ వృత్తిని ఎంచుకొని దాదాపు **32** సంవత్సారాలకు పైగా ఒక ప్రక్క తన వృత్తిని కొనసాగిస్తూనే, ఉన్నత విద్యరంగంలో ఒక్కోక్క మెట్టు అధిరోహిస్తూ భారతదేశంలో ఒక ముఖ్యమైన విద్య మణిపూసగా పేరుపొందారు. వీరి గురించి ప్రత్యక్షంగా పరిశీలించిన ప్రముఖ జాతీయ పత్రికలు-**The Hindu, The Week, Deccan Chronicle, Eenadu, Andhra Jyothi** మొదలైన పత్రికలు ప్రముఖంగా ప్రచురించడం జరిగింది. జీ టీవి కూడా వీరి జీవిత వృత్తాంతం గురించి ప్రసారం చేశారు.

పై అంశాలన్నింటిని కూలంకుషంగా పరిశీలించి, పరిగణలోనికి తీసుకున్న అవార్డుల కమీటి, డా. అంజయ్య కు "జాతీయ అత్యుత్తమ గ్రంథాలయ సేవ అవార్డు- **2021**" ప్రకటించడం జరిగింది. ఈ అవార్డును పొందిన డా.అంజయ్యకు విశ్వవిద్యాలయ విద్యార్థులు, పరిశోధకులు మరియు తన తోటి సహా ఆద్యాపకులు అభినందలు తెలియజేశారు.